(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)
ప్రజావేదిక
PRAJA VEDIKA TELUGU DAILY
సోమవారం 12 జనవరి 2026

# ఘనంగా డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు.





## పలువురు నాయకుల శుభాకాంక్షలు

నేలకొండపల్లి జనవరి 11 ప్రజా వేదిక న్యూస్

నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో . పైనంపల్లి మాజీ పిఎసిఎస్ చైర్మన్ డైరెక్టర్ ఖమ్మం మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు..పైనంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ నేతలు పాల్గొని కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు డా.నాగుబండి శ్రీనివాసరావు,కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు వారికీ దీర్ఘాయువు, మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరారు తిరుమలపురం సర్పంచ్ కమ్మదన ప్రవీణ్, మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,అని అన్నారు. వారి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# చావా అజయ్ కుమార్ కు ఘనంగా నివాళులు..





నేలకొండపల్లి జనవరి 11 ప్రజావేదిక న్యూస్

మండలంలోని మోటాపురం గ్రామంలో సిపిఐఎంను అజయ్ యంగా నిలపడంలో చావా అజయ్ కుమార్ చేసిన కృషి ఎనలేని మని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతునని సుదర్శన్ రావు కొనియాడారు. ఆదివారం మండలంలోని మోటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చావా అజయ్ కుమార్ సంతాప సభ ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. తొలుత అజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చావా అజయ్ కుమార్ కుటుంబమంతా పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి ప్రజాసమస్య పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేడు ఆయన ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. మోటాపురం గ్రామం పోరాటాల పురిటి గడ్డ అని గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబడుతున్నారని విమర్శించారు. రైతులు అనేక ఏళ్లుగా ఉద్యమించి యూపీఏ హయాంలో వామపక్షాల సహకారంతో సాధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగా విబిజి రాంజీ 2025 చట్టం పేరుతో 40 శాతం నిధులను రాష్ట్రాలు భరించే విధంగా భారం మోపిందన్నారు. ఫలితంగా చట్టాన్ని ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్న వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను ఇంకా భ్రమలలో ముంచుతుందన్నారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాల ఫలితంగా మహిళలపై రోజు రోజుకు దాడులు, హింస, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో మహిళలు రాజకీయాలలోకి రావలసిన అవసరం మరింత ఏర్పడిందన్నారు. రానున్న రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే చావా అజయ్ కుమార్ కు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చావ అజయ్ కుమార్ తన ఆరోగ్యం సహకరించకపోయినా పార్టీ పట్ల నిబద్ధతతో క్రమశిక్షణగా పనిచేస్తూ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. అజయ్ కుమార్ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పార్టీని అగ్రభాగాన నిలపడానికి ఆయన ఆశయ సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ గ్రామంలో పార్టీ వారసత్వాన్ని కొనసాగించడంలో అజయ్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర నాయకులు బాగా హేమంతరావు మాట్లాడుతూ చావా అజయ్ కుమార్ మరణం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తన చివరి శ్వాస వరకు కట్టుబడి పని చేశారన్నారు. నేడు దేశంలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరిగిందన్నారు. రానున్న కాలంలో వామ పక్షాల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలను కొనసాగించడమే చావా అజయ్ కుమార్ కు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీని ముందు వరసలో నిలపడంలో అజయ్ కుమార్ చేసిన కృషి సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో రానున్న కాలంలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఎర్రజెండా భావజాలాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మన్నే సుబ్బారావు, డాక్టర్ రవీంద్రనాథ్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, రాసాల కనకయ్య, ఇంటూరి అశోక్, ఏలూరి రంగారావు, సర్పంచ్ ఏలూరి రామారావు, గుగులోతు వీరు నాయక్, భాగం అజిత, బిజెపి నాయకులు నున్న రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గుడిమల్ల మధు, అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో భక్తి ప్రపత్తుల తో కూడారై ఉత్సవం.



బయ్యారం జనవరి 11.ప్రజా వేదిక న్యూస్
బయ్యారం మండల కేంద్రంలోని కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం ధనుర్మాసంలో భాగంగా కూడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు.
గోదాదేవి ఆండాళ్ అమ్మవారు రంగనాయకుని మనసు తెలుసుకోవడం కోసం ఆదివారం 108 గంగాలలో నైవేద్యం సమర్పించి ఆ రంగనాయకుడి మనసు గెలుచుకోవడం జరిగిందని ఆ విధంగా ఆచారం ప్రకారం ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో 27వ రోజు కుడారై ఉత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యలు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా రంగనాయకులకు ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి 108 గంగాలలో ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించినట్లు వార ంతెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించరన్నారు.దేవాలయానికి విచ్చేసిన భక్తులకు గంగాళంలో ప్రసాదం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాదె కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్ల వెంకటేశ్వరరావు,ఆలయ ఇన్చార్జి పెద్దినేని వెంకటేశ్వరరావు,వైయస్ రెడ్డి, కాలసాని రాజగోపాల్ రెడ్డి,
గరిపెల్లి శ్రీనివాస్,చల్లగుండ్ల ఉప్పలయ్య,
భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన.

## సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్



బయ్యారం జనవరి 11 ప్రజావేదిక న్యూస్

బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్డు పనులకు 10 లక్షల 80 వేల రూపాయలు మంజూరైనట్లు కొత్తపేట- గంధంపల్లి గ్రామ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఆదివారం గ్రామంలోని సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్ర రావు, వార్డు మెంబర్లు స్వరూప బోడ,సాయి కృష్ణ,వట్టం పటేల్,వెంకటేష్ స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

